తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
23 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

**హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి**

**రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :**
భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు.మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్,తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**హై స్కూల్ విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి**

హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, **మిగతా 11లో**

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు , రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి)**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు, తెలంగాణలోని మేడ్చల్‌కు చెందిన 99వ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బెటాలియన్‌తో కలిసి, కమిషనరేట్ పరిధిలోని మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ... ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రధానంగా ప్రజలకు భరోసా కల్పించడం, భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛ నీయ సంఘటనలను నివారించడం సిబ్బందికి ఆ ప్రాంతాలపై అవగాహన పెంచడం, అని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎఎఫ్, పోలీస్ , స్పెషల్ యాక్షన్ టీమ్ సిబ్బందితో కలిసి కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై కరీంనగర్ బస్టాండ్ , వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , కమాన్ , రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, శాస్త్రి రోడ్ , టవర్ సర్కిల్ , రాజీవ్ చౌక్ , గాంధీరోడ్డు, మంచిర్యాల చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, తెలంగాణ చౌక్ , చివరగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు గస్తీ నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాలను సందర్శించారని తెలిపారు. అంతేకాకుండా స్థానిక పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, పౌర సమాజ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిం చారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితు లు ఎదురైనప్పుడు ఎదుర్కోవడానికి మాక్ డ్రిల్స్ నిర్వహించారు. శాంతి భద్రతలను కాపాడటానికి ఈ కార్యక్రమం ఒక ముందస్తు చర్య అని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల చిత్తశుద్ధిని, సన్నద్ధతను తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

**100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం**



**పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :**
ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ లు ముందుకు సాగాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల **మిగతా 11లో**

## ఘనంగా రాజా బహదూర్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట నేవూరి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం రాజా బహదూర్ 156వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ముత్యాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బహదూర్ వెంట్రామరెడ్డి 1869–1953లో హైదరాబాద్ నగర్ పోలీస్ కమీషనర్ (కొత్వాల్)గా పనిచేసిన ఒక ప్రసిద్ధ పోలీసు అధికారి అన్నారు. నిజాం పాలనలో, సాధారణంగా ముస్లింలు నిర్వహించే ఈ పదానికి నియమితులైన మొదటి హిం దువు అయన అన్నారు. అతని 14 ఏళ్ల పాలనలో ప్రజల నుండి అపారమైన గౌరవం సంపాది ంచారన్నారు. నిజాంకు విశ్వాసపాత్రుడై ఉంటూనే ప్రజలకు అనేక విధాలుగా సహాయం చేస్తూ వారి శ్రేయస్సు కోసం కృషి చేశారన్నారు. ఆయన 19వ శతాబ్దం చివరలో, 20వ శతాబ్దం ప్రారంభంలో నిజాం పాలనలో హైదరాబాద్ రాష్ట్రంలో కీలకమైన వ్యక్తిగా నిలిచారన్నారు. ఉన్నత చదువు అందరికి అందుబాటులో ఉండే విధంగా హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించిన మహానుభావుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు నేవూరి గోపాల్‌రెడ్డి, కోశాధికారి నేవూ రి మహేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నేవూరి నవజీవన్‌రెడ్డి, ముత్యాల వెంకట్‌రెడ్డి, నేవూరి నరసింహారెడ్డి, మల్లారపు రవీందర్, తెలకల నరసింహారెడ్డి, నేవూరి రామేశ్వర్‌రెడ్డి, నేవూరి నారాయణరెడ్డి, ఓలాద్రి వేణు రెడ్డి, గొలిపెల్లి ఎల్లారెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లి పేరు మీద ఒక చెట్టు నాటాలి

### ఎఫ్ ఆర్ వో భూమేష్



**రాయికల్ ఆగస్టు 22(జనం సాక్షి):**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అడవి శాఖ ఆధ్వర్యంలో గంగాదేవి పార్కులో వన మహోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు ఏక్ పెడ్ మా కే నామ్( తల్లి పేరు మీద ఒక చెట్టు) నాటడం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు చెట్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం చెట్లను నాటారు. ఈ సందర్భంగా రాయికల్ ఎఫ్ ఆర్ ఓ భూమేష్ మాట్లాడుతూ....వాతావరణంలో వస్తున్నటువంటి మార్పుల కారణంగా మానవుడు ఎన్నో అనారోగ్యాలకు, ఎన్ని రకాల పంటలకు నష్టపోతున్నారనీ, మూగ జీవాలు కూడా ఎన్ని నష్టపో తున్నాయో, దేవుడంటే పకృతి దానికి అనుకూలంగా జీవిస్తే ఆటోమెటిగ్గా అన్ని అందిస్తుందని, ప్రకృతి అత్యాశకు కాకుండా అవసరానికి వాడుకుంటే పకృతితో కలిసి జీవించవచ్చునని, 25 సంవత్సరాల పడిపోయిన చెట్లను మళ్లీనాటి జీవం పోస్తున్నారని పకృతి ప్రేమికుడు సుంకి శాల సత్తయ్య గౌడ్ ను అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల ఎం ఈ ఓ రాఘవులు, డిప్యూటీ ఎఫ్ ఆర్ వో పద్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్, మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్, గ్రామ సేవా సమితి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, కారోబార్ కిషోర్ ,తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, పార్కు నిర్వాహన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22,(జనం సాక్షి)** ఇబ్రహీంపట్నంలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠ శాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వంట మనిషి చేతులు, వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు మెనూ ప్రకారంగా భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.



## చెక్ డ్యాంను ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామశివారులో గల చెక్ డ్యాంను శుక్రవా రం జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చెక్ డ్యాంను 5 లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. ఇలాంటి చిన్న చిన్న చెక్ డ్యాంల మూలంగా భూగర్భ జలాలు పెరుగు తాయని రైతులకు ఉపయోగకరంగ ఉంటుం దన్నారు. ఈ నీటి ద్వారా రైతుల బోర్లలో నీరు పెరుగుతుందని భూమి కూడా కోతకు గురికాకుండా ఆపడం జరుగుతుం దన్నారు. జాతీయ ఉపాధి పథకం కల్పించడం ద్వారా ఎంతోమంది జీవితాలలో జీవనోపాధిలాగా మారిందన్నారు. జాతీయ ఉపాధిహామి పథ కం ద్వారా రైతుల పొలాలలో భూమిని చదు ను చేయడం, గుట్టలకు కాంటూరు కంద కాలను తవ్వడం, చెరువుల్లో మట్టిని తీయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్ర ్మంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, ఎంపిడివో సత్తయ్య, ఏపిఓ కొము రయ్య, ఈసి రాజు, టిఏలు నవత, నాగ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, గంట బుచ్చ గౌడ్, మెండే శ్రీనివాస్, బండారి బాల్‌రెడ్డి, గొల్లపల్లి మల్లేశం, నిమ్మ సుధాకర్ రెడ్డి, సిరిపురం మహేందర్, నిమ్మ మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## మార్వాడి గో బ్యాక్ అంటూ వ్యాపారుల నిరసన : తహశీల్దార్‌కు వినతి




**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, బొప్పాపూర్ గ్రామాల్లోని అన్ని వ్యాపార వర్తక సం ఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శు క్రవారం ఓయూ జేయేసి పిలుపు మేరకు మార్వాడి గో బ్యాక్ బందు పిలుపు మేరకు కొన్ని వ్యాపార సంస్థలు బందు నిర్వహించారు. తహ శీల్దార్ ఆవరణలో మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిర సన వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ అనే ఉద్య మం ఉధృతంగా సాగుతుందన్నారు. మార్వాడి అరాచకలు, వారు నఖీలు వస్తువులు, నకిలి విత్తనాలు తీసుకవచ్చి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా బం గారం, వెండి, రాగి, ఇత్తడి, ఇనుము, పర్నిచర్, ఎలాక్ట్రనికి వస్తువులు నాణ్యత లేనివి అమ్ముతున్నారని ఆరోపించారు. వారి వ్యాపార్లలో తెలంగాణకు చెందిన ఒక్కరికి కూడా ఉపాధి కల్పించకుండా కులస్థులకు మాత్రమే ఉపాధి ఇస్తూ తెలంగాణ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. అందుకో సమే మార్వాడి గో బ్యాక్ ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీనికి అన్ని వర్తక, వ్యాపార సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని వారందరికి హృదయ పూర్వక ధన్యవాదలు తెలిపారు. ఈ ఉద్య మాన్ని ఇంకా ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం మార్వా డిల గో బ్యాక్ వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనం సాక్షి) :**సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థు లకు విస్తృతంగా అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలను అం దించాలని తద్వారా వారు విజయాలను తప్పని సరిగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించాలని వాటిలోని విషయాలను సమగ్రంగా తెలియ పరిచినట్లైతే ఆసక్తి ప్రదర్శిస్తారని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు విద్యతోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు వాటిలో పాల్గొనుటకై అనేక రకాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో లో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి నాట్య సింధూరం కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు పాఠశాలకు చెందినటువంటి శాన్విక సాయి, ఐదవ తరగతి, నాట్య భారతి జాతీయ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని వారు తెలిపారు. అవార్డుతో పాటు విద్యార్థినికి పతకం, సర్టిఫికేట్, ట్రోఫీని అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనంసాక్షి)**వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ అగ్నిమాపక అధికారి ఎన్.అనిల్ కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తారని, అలాగే వర్షాలు వరదల వల్ల ఆపదలో ఉన్న వారిని కూడా రక్షించడానికి శిక్షణ పొందిన సిబ్బందితో సిద్ధంగా ఉన్నా మ న్నారు. అన్ని సమ యాల్లో సిబ్బ ంది అందుబ ాటులో ఉంటారని వరద ల్లో చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షిస్తాం అని డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో వేములవాడ అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మెన్ రాజేంద్ర పసాద్,సిబ్బంది సురేష్.పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ రైతులకు యూరియా సరఫరాలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలం

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్




**వీణవంక ఆగస్టు 22 (జనం సాక్షి)** వీణవంక తెలంగాణ రైతులకు యూరియా అందించడంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ ఆరోపించారు. వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం రోజున పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి మంత్రుల నిర్లక్ష్యం కారణంగా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గ్రామీణ ప్రాంతాలలో సొసైటీలలో రైతులు యూరియా కోసం లైన్లు కడుతూ వేసుకున్న పంటకు యూరియా అందకుండా పంటలు ఎక్కడ పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రైతుల కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా అని అన్నారు రాష్ట్రానికి రావలసిన యూరియా వాటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ప్రభుత్వం చెబుతున్నలెక్కల ప్రకారం తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని దాన్ని అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ రైతంగం పట్ల కేంద్ర ప్రభుత్వాము వివక్షత చూపుతుందని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లిరవి యాదవ్, మంత్రి రవి,కీర్తి రాజేష్,ఓదేలు మండల నాయకులు తోపాటు పాల్గొన్నారు.

# పార్థసారథి నర్సింగ్ హెూమ్‌లో అరుదైన శస్త్రచికిత్స



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనంసాక్షి)**వేములవాడకు చెందిన ఓ మహిళ కడుపు నొప్పితో ఇబ్బంది పడుతూ వైద్యులను ఆశ్రయించింది. ఆమెను వైద్యులు పరీక్షించగ ఆమె పిత్తాశయంలో రాళ్లు ఉన్నట్లు తేలింది. శుక్రవారం స్థానిక పార్థసారథి నర్సింగ్ హెూమ్‌లో లాపరోస్కోపి పద్ధతిలో ఆ మహిళకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఇందులో గాల్ బ్లాడర్ తొలగించగా 131 రాళ్లు బయటపడ్డాయని గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలత తెలిపారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మలత మాట్లాడుత పిత్తాశయంలో రాళ్లు ఏర్పడటానికి ప్రధాన కారణాలు అధికబరువు, వ్యాయామం చేయకపోవడం, తగిన ఆహారపు అలవాట్లు లేకపోవడ మన్నారు. మొదట కడుపు నొప్పి, వాంతులు, జీర్ణకోశ సమస్యలతో ప్రారంభమై మెల్లగా తీవ్రరూపం దాల్చుతుందన్నారు. సమయానికి గుర్తించకపోతే ప్రమాదం జరుగుతుందన్నారు. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని,అధిక బరువు పెరగకుండా జాగ్రత్త పడాలన్నారు. ఫ్యాట్ ఎక్కువగా ఉండే ఆహారాలు తగ్గించా లని,పౌష్టికాహారం తీసుకోవాలని కడుపునొప్పి,జీర్ణకోశ సమస్యలు వస్తేవెంటనే వైద్య పరీక్షలు చేయిం ఆమె సూచించారు.

# పాడి పశువుల పెంపకం లాభదాయకం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22, (జనం సాక్షి)** మండలంలోని ఎర్దండి గ్రామంలో పనుల జాతర లో భాగంగా కొత్తగా నిర్మాణం చేసుకున్న నీరటి జమున శంకర్, పత్తి లక్ష్మి ఆనంద్ పశువుల షెడ్డులను ఎంపీడీవో మహమ్మద్ సలీం ప్రారంభించారు. ఈ మేరకు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధం రంగమైన పాడి పశువుల పెంపకం లాభదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మం లో ఏపీవో కొమురయ్య, టి ఏ వినోద్, కార్యదర్శి మనోజ్, కారోబార్ రతన్, ఫీల్డ్ అసిస్టెంట్ హుజూర్ బాషా, జీపీ సిబ్బంది షేర గంగాధర్ , గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యను పరిష్కరించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**పోడు భూముల సమస్యను పరిష్కరించి హక్కు పత్రాలు ఇవ్వాలని మాచారెడ్డి మండలం లోని అటవీ శాఖ కార్యాలయం ఎదుట అక్కాపూర్ గ్రామస్తులు శుక్రవారం ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ అక్కాపూర్ లో పంట భూములను ధ్వంసం చేసిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలనిఅలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి, అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 22లో డెబ్బై ఎకరాలను 70 ఏళ్లగా సాగు చేస్తూ జీవనోపాధిని పొందుతున్నారన్నారు. ఇట్టి భూములలో బోర్ వేసి, చదును చేసి, ఒడ్లు పోసి, విద్యుత్ స్థంబాలు వేసి పంటసాగుచేసుకుంటుంటే అట్టి భూములను అటవి అధికారులు బోల్ బావుల్లో రాళ్లు వేసి, పంటలు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక అటవీశాఖ బీట్ ఆఫీసర్ స్వప్న పోలీస్ అధికారి అయినా తన భర్త రమేష్ గౌడ్ ప్రొద్బలంతో రెచ్చిపోయి అమాయకులైన రైతులపై దౌర్జన్యం చేయడం, డబ్బులు డిమాండ్ చేయడ చేస్తున్నారని, అంతేకాకుండా అక్రమంగా 40 మందిపై నిజామాబాద్ కోర్టులో కామారెడ్డి కోర్టులో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. తమ పుస్తెల అమ్ముకొని, అప్పు సప్పు చేసి తమ పట్ట భూములను సాగు చేసుకుని బ్రతుకుతున్న బక్క జీవులపై అటవీ శాఖ అధికారులు జులుబు చేయడం మానుకోవాలని ఆయన అన్నారు. అటవీ శాఖ అధికారుల ఆగడాలు మానకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదనీ ఆయన హెచ్చరించారు గత.బిఆర్ఎస్ ప్రభుత్వం పోడుబూములకు పట్టాలు ఇస్తానని శఠగోపం పెట్టిందని దాని స్థానంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి పోడు రైతులకు పంగనామాలు పెడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామ లబ్ధిదారుల మూడు మూల సమస్యల పరిష్కరించాలని, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెలకొన్న బోడు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్,ఏ ప్రకాష్, ,ఎస్ కిషోర్,, మండల నాయకులు స్థానిక బాధిత రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన కూలీలకు సన్మానం



**రాయికల్ ఆగస్టు 22(జనం సాక్షి)**:పనుల జాతర కార్యక్రమంలో భాగంగా,రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనిని విజయవంతంగా పూర్తి చేసిన కూలీలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి లింగారెడ్డి, వికలాంగుల జాబితాకు చెందిన లక్ష్మి,నర్సరీలో వనసేవగా కృషి చేసిన మల్లయ్య, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది కండ్లపెల్లి బాజయ్య లకు గ్రామ సభ వేదికగా ఘనంగా సన్మానం చేశారు. గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, కూలీల శ్రమతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేష్ బెజ్జంకి మోహన్ జకిలేటి హరీష్ రావు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# స్థలం విరాళంగా ఇచ్చిన మహానుభావులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘమునకు స్థలము విరాళం ఇచ్చిన శ్రీ కంది రఘునాతమాచార్యులు. సహృదయం గల వారు ఏదో ఒక్క మంచి పని చెయ్యాలి అనుకుంటారు అన్ని విధాలా సంఘం పురోగతి సాధించాలని అందికే తనసొంత భూమిని ఇస్తున్నాను అంటూ మనస్ఫూర్తిగా పేపర్ వ్రాసిఇచ్చారు. అధ్యక్షులుకంది రగునాతం. కార్యక్రమంలో పలువురు పురోహితులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులంటేనే పలువురికి ఆదర్శం



**గంభీరావుపేట ఆగస్టు 22 (జనం సాక్షి)**:సమృద్ధిగా వర్షాలు కురువాలనికోరుతూ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పూజలు, అన్నదానంమున్నూరు కాపులంటేనే పలువురికి ఆదర్శమనిమున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అన్నారు గంభీరావుపేట మండల కేంద్రంలో ని మున్నూరు కాపుల కుల దైవమైన నాయకమ్మ కు శ్రావణ చివరి శుక్రవారం మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు అంటేనే రైతులు,,,,, రైతులంటేనే,,,,,,,మున్నూరు కాపులని కష్టపడి వ్యవసాయం చేస్తూ నలుగురికి అన్నం పెట్టే వారు నలుగురిని కలుపుకుని పోయేవారు అవుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల మున్నూరు కాపు అధ్యక్షులు బిక్షపతి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కూర సురేష్ గంభీరావుపేటమండల ,, ప్రధాన కార్యదర్శి ఆయిలేని కిరణ్ బాబు, ప్రశాంత్, అడవయ్య, రాజు, మాజీ మండల అధ్యక్షులు, కొమ్మిశెట్టి లక్ష్మణ్, బోయినగారి శీను, మాజీ జెడ్పిటిసి, కొమ్మిశెట్టి విజయ, , రెండు సంఘాల అధ్యక్షులు మల్లేశం ప్రధాన కార్యదర్శి, గంట శీను, ,, అక్క పెల్లి బాలయ్య రెండు సంఘాల కాపు సంఘం అధ్యక్షులు, బోయిన గారి లింగం, సిరపురపు రవి, సత్యనారాయణ, భాను, శంకరయ్య,, బోయిన గారి శంకర్, నాంపల్లి, లచ్చయ్య, చల్లాపురం దేవయ్య, పరశురాములు దేవయ్య, శంకర్, మున్నూరు కాపు కులస్తులు మహిళలు పాల్గొన్నారు

# టెండర్లు నిర్వహించే మద్యం షాప్ లకు రిజర్వేషన్ కల్పించాలి

## ఉమ్మడి మేడిపెల్లి మండల గౌడ సంఘాల నాయకులు

**మేడిపెల్లి,ఆగస్టు 22 (జనంసాక్షి )**:గౌడల కు మద్యం షాపులలో 25% శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మేనిఫెస్టో లో పెట్టి ఇప్పుడు పాత వాటినే కొనసాగించడం గౌడ జాతిని మోసాగించడమే అవుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 25% రిజర్వేషన్ ఇవ్వాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోవాల్సిందిగా వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన మేడిపల్లి భీమారం మండలాల గౌడ కులస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి)** :జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాజ న్న జిల్లా అధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం ప్రద్మనగర్ పార మిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మొగుళ్ళ జయంత్ అండర్ 16 జూనియర్స్ విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో జిల్లాస్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ నెల 30, 31 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు యూనివర్సి టీలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 జూనియర్స్ విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో జయంత్ పాల్గొనను న్నాడని ఈ పోటీలకు ఎంపికైన జయంత్ ను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, టి.యస్ .వి. రమణ, రశ్మిత, వి.యు .యం.ప్రసాద్, వినోద్ రావు లు ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు యస్.రాజు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి




**జమ్మికుంట, ఆగస్టు 22 (జనం సాక్షి):** అర్హత కలిగిన పేద ప్రజలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున అర్హులైన పేదలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరంవాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 77, 78లలో అర్హులైన పేదలను గుర్తించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006 సంవత్సరంలో సుమారు 370 మంది కి నివేశన స్థలాలు కేటాయించారని, ఇందిరమ్మ పథకంలో భాగంగా కొంతమంది స్లాబ్ లెవల్, లెంటల్ లెవెల్, కొన్ని ఇండ్లు నేర్చుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మించుకున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు కేటాయించడం మూలంగా ఇళ్ల మధ్యలో మున్సిపాలిటీ వారు చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీంతో నివాసయోగ్యంగా లేక కనీస వసతులు లేకపోవడం మూలంగా అక్కడ నివాసం ఉండలేక పట్టణ కేంద్రంలోని అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారు. లబ్ధిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అక్రమంగా మున్సిపాలిటీ వారు కొన్ని ప్లాట్లను స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డ్ కు వాడుకుంటున్నారని ఇది సరైనది కాదన్నారు. పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా కేటాయించిన డంపింగ్ యార్డ్ తొలగించి, పేదలకు నివాసయోగ్యానికి ఉపయోగపడే విధంగా మౌలిక వసతులైన కరెంటు నీళ్ల సౌకర్యం రోడ్ల సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, అర్హులైన పేద లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అమ్మ పరివార సంస్థ చేయుత



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 22 (జనంసాక్షి)** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఓ నిరుపేద కుటుంబానికి చేయూతన ందించడం జరిగింది. శుక్రవారం 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన కీశే కామెర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, నిరుపేదలైన వారి కుటుంబ పరిస్థితిని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థకు స్థానికులు తెలపడంతో, ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అఖిలేష్ సౌజన్యంతో, "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, సుమారు రూ.3,000 విలువైన కిరాణా సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మపరివార్ నిర్వహకులు నాగంరాజు మాట్లాడుతూ... ఆ కుటుంబానికి ప్రతినెల నిత్యవసర సరుకులు అందజేస్తామని, రాజయ్య కుమారుని విద్యాభ్యాసానికి తప్పక చేయూతను అందిస్తామని ఆ కుటుంబానికి భరోసానందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఇలాంటి సహాయం అందించడం ద్వారా సమాజంలో మానవత్వం నిలబెట్టడమే తమ లక్ష్యమని అమ్మ పరివార్ ప్రతినిధులు తెలిపారు. అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ నిరుపేదలకు, వృద్ధులకు, అనాథలకు ఆపదలో అండగా నిలబడుతుంది. సమాజంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా, అటువంటి వారిని ఆదుకోవడం మా ప్రధాన కర్తవ్యమని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిపల్లి రాజు, మంద రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకకు నూతనంగా బదిలీపై వచ్చిన

## తహసీల్దార్ అనుపమ



**వీణవంక ఆగస్టు 22 (జనం సాక్షి)** వీణవంక మండలనికి నూతనంగా బదిలీపై వచ్చిన నూతన తహసీల్దార్ అనుపమ శుక్రవారం మండల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. వారు గతంలో గంగాధర మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించారు. తహసీల్దార్ గా రజిత వీణవంక లో తాసిల్దార్ విధులు నిర్వహించారు. ఇటీవల బదిలీపై వీణవంక నుండి తాసిల్దార్ రజిత గంగాధరకు బదిలీ పై వెళ్లారు. బదిలీపై వచ్చిన అనుపమ వీణవంక తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించగా డిప్యూటీ తహసీల్దార్ నిజామొద్దీన్, ఆర్ఐలు,రవీందర్,నర్సయ్య సిబ్బంది వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వాగతం పలికారు. తాసిల్దార్ అనుపమ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మండలం చు ట్టూ తిరిగే దళారులకు నమ్మి మోసపోవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ నిజాముద్దీన్,ఆర్ఐ లు రవీందర్, నరసయ్య,తోపాటు కింది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజస్థానీ కార్మిక వ్యాపార వ్యవస్థగో బ్యాక్

## బ్రిటిష్ వ్యాపారులను తలపిస్తున్న రాజస్థానీ వ్యాపారం

## తెలంగాణలో కులవృత్తులు,వ్యాపారుల ఉపాధి కరువు



**జమ్మికుంట, ఆగస్టు 22 (జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్రంలో రాజస్థానీ రాష్ట్ర వ్యాపారుల వ్యాపారం తీరు బ్రిటిష్ ఈస్ట్ ఇండి యా కంపెనీ వ్యాపారాలను తలపిస్తున్నాయని, పొట్టకూటికోసం రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని వ్యాపారుల , కార్మికుల పొట్టను కొడుతూ ఉపాధి లేకుండా చేస్తున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారుల, కులవృత్తి కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర సంఘ నాయకుల పిలుపుమేరకు శుక్రవారం ఇతర రాష్ట్రాల వ్యాపార విధానాలపై బందుకు పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ రామకృష్ణ గౌడ్ , పోలీసులు విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రాజస్థానీలకు మేము వ్యతిరేకం కాదని, కానీ వారి వ్యాపార కార్మిక విధానాలతో ఉపాధిని కోల్పోతున్నామని, స్థానిక కులవృత్తి వ్యాపార యువతకు ప్రభుత్వాల నుండి ఆదరణ కరువు కావడంతో ఉపాధి నిర్వీర్యమై, బ్రతుకు దయనీయంగా మారిందన్నారు. హైదరాబాద్ కి పరిమితమైన రాజస్థానీ వ్యాపారాలు, కార్మిక వ్యవస్థ నేడు పల్లెల్లోకి వ్యాప్తి చెంది స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని, ఈ విధానంతో స్థానిక కార్మికులు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాజస్థానీ వ్యాపారులు స్థానిక ప్రజలకు నాసిరకం వస్తువులను విక్రయిస్తూ అధిక లాభాలను పొందుతున్నారని, మన రాష్ట్రంలో పొందిన లాభాలను వారి రాష్ట్రాలకు తరలిస్తున్నారని వాపోయారు. రాజస్థానీలకు మేము వ్యతిరేకులం కాదని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్థానిక వ్యాపారులకు కార్మికులకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకొని, స్థానిక వ్యాపార కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కోరారు. ఈ ముందస్తు అరెస్టులో ఉన్నవారు ఉమ్మడి సూరచారి,కైరోజు రాజమౌళి చారి,దురిశెట్టి రాజు చారి,పోలోజు రవీంద్ర చారి,ఉమ్మడి రవీంద్ర చారి,కందారపు రాజేష్ చారి,కైరోజు సంపత్ చారి, ఉమ్మడి , క్రాంతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో భాగంగా పనుల జాతర ప్రోగ్రామ్

**గాంధారి ఆగస్టు 22 (జనం సాక్షి)**గాంధారి మండల కేంద్రంలో పనుల జాతర భూమి వర్షపు నీరు ఇంకుడు గుంతలు చేయడం పనుల జాతుల ప్రోగ్రాంలో 2025 ప్రత్యేక అధికారి మురళి, ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. పోతంగల్ ఖుర్దు గ్రామం లో వ్యవసాయ భూముల లో భాగంగా మునగ మొక్కలు పెట్టారు. గండివేట్ గ్రామం లో సోక్ పిట్ పనులు ఏఎంసీ చైర్మన్ పరమేశ్, ఆధ్వర్యం లో భూమి పూజ చేయడం జరిగింది. ముధోలి గ్రామం లో మేకల షేడ్ పనులు ప్రారంభించడం జరిగింది. ఎంపిడిఓ కార్యాలయం నందు రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళి సార్, ఎంపిడిఓ రాజేశ్వర్, ఉపాధి హామీ ఏపీవో మధు, కార్యదర్శి నాగరాజ్, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉపాధి హామీ పిఏలు పాల్గొన్నారు.



# రెండు లక్షల రుణమాఫీ అందరికి చేయాలి



**సదాశివనగర్ ఆగస్టు 22 జనం సాక్షి** రెవిన్యూ అధికారి(%MRO%)గారికి భారతీయ జనతాపార్టీ సదాశివనగర్ మండల శాఖ విజ్ఞప్తి చేస్తూ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.లి (1) సదా శివ నగర్ మండలంలోని రైతులకు200 000(రెండులక్షల) ఋణమాఫీ యూనియన్ బ్యాంక్ సదాశివనగర్ లో 6000 రైతులు ఋణం తీసుకున్నవారు. కానీ కేవలం 2500 మందికి రైతులకు సుమారు మాఫీ అయింది. ఇంకా 3500 మంది రైతులకు రుణమాఫీ కాలేదు.(2) పద్మాజీవాడి సొసైటి లో గల రైతులకు రెండులక్షల రుణమాఫీ కొందరికి కాలేదు. కావున ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితమైన హామి హామీలు రైతులకు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారి సంతకం రైతు ఋణమాఫీ పైనే అని గప్పాలతో గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మాట నిల వెట్టుకోలేక రైతులను నట్టేట మోసం చేస్తూ రాజబోగాలకు పోతూ రైతులను వంచన చేస్తున్నాడు .కావున మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ సదాశివనగర్ శాఖ హెచ్చరిస్తూ, రుణమాఫీ కానీ ప్రతీ రైతుకు రుణమాఫీ చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల కు కాంగ్రెస్ పార్టీ పోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాబోవు రోజుల్లో రైతులు మీకు తగు గుణపాఠం చెప్పడం ఖాయమని మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు అమృత భూంరావు, చక్రధర్ గౌడ్,హారిక గోపాల్, మోహన్ రాజ్, రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, గంగాధర్, సీనియర్ నాయకులు ఆశన్న, సుదర్శన్ రెడ్డి, రాజమౌళి, శక్తి కేంద్రం ఇంచార్జి సంతోష్, బూత్ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, రమేష్ రెడ్డి,గొల్ల రాజు,వంగ రాజు, బీజేవైఎం శ్రీ కాంత్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇలియాస్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**యువ నాయకుడు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తనయుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్న కామారెడ్డి ప్రజలు అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.తమ అభిమాన నాయకుని జన్మదినంలో 105 మంది రక్తదానం చేసి తమ ప్రియతమ నాయకుని పై ఉన్న ప్రేమ అభిమానాన్ని చాటుకున్నారు.యువ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ 40 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డి నియోజకవర్గము మరియు కామారెడ్డి పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి.షబ్బీర్ అలీ అనుచరులు కామారెడ్డి నియోజకవర్గం మొత్తంలో వరుస కార్యక్రమాలను నిర్వహించారు ,కామారెడ్డి జిల్లా కార్యాలయంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంతో సహా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు మరియు విద్యార్థులు పేద రోగులకు రక్తదానం చేశారు.తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం 105 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు శిబిరాన్ని పర్యవేక్షించిన డాక్టర్ బాలు, ప్రసాద్ తెలిపారు.రక్తదాన శిబిరంతో పాటు కామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, భిక్నూర్‌లో పేద ప్రజలకు అన్నదానం, పండ్లు, పాలు పంపిణీ చేశారు. కామారెడ్డి, అసెంబ్లీ సెగ్మెంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఆహారం, పండ్లు, దుప్పట్ల పంపిణీ చేపట్టారు.మహమ్మద్ ఇలియాస్ మద్దతుదారులు తమ యువజన కాంగ్రెస్ నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యంగా కామారెడ్డి ప్రధాన ప్రదేశాలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.నా అభిమానులకు కార్యకర్తలకు నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవద్దని కోరాను కానీ నా అభిమానులు కార్యకర్తలు నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేసి ఒకరికి ప్రాణదానంగా పుట్టినరోజు మలిచిన దానికి నా కార్యకర్తలకు నా అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు నా అభిమానుల, కార్యకర్తల ప్రేమాభిమానాలకు నేను ఎప్పడికి రుణపడి ఉంటాను అన్నారు,తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ముఖ్యంగా కామారెడ్డికి సేవ చేస్తూనే ఉంటా నని ఆయన పునరుద్ఘాటించారు.దాతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను హెల్మెట్లను పంపిణీ చేసి నిరుపేద రోగులకు రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామానికి ఒకటి వృద్ధుల దివ్యంగుల కిషోరబాలికల సంఘాలు ఏర్పాటు చేయాలి



**నాగిరెడ్డిపేట్, ఆగస్టు 22 జనం సాక్షి**...మండలం స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల సమైక్య సమావేశానికి మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ హాజరై మాట్లాడారు.గ్రామస్థాయిలో వృద్ధసంఘాలు,వికలాంగుల సంఘాలు కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సీసీలకు సూచించారు.ఈ సంవత్సరము 2025 2026 ఆర్థిక సంవత్సరానికి ఉన్న టార్గెట్ పూర్తిచేయాలని సూచించారు.స్వయం సహాయక సంఘాలు ప్రతి నెల సమావేశాలు నిర్వహించి ప్రగతి సాధించాలనన్నారు.చిన్న తరహా వ్యాపారాలు చేస్తూ ఆదాయ అభివృద్ధి చెందాలని మహిళలను కోరారు .ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,కార్యదర్శి మంజుల, కోశాధికారి మమతా,మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్,సీసీలు నారాయణ, దత్తు, రమేష్, సాయిలు,శ్రీనివాస్ రెడ్డి,రషీద్, సుజాత,అకౌంటెంట్ రాజు, కంప్యూటర్ ఆపరే టర్ రవి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు మహాధర్నా ను విజయవంతం చేయాలి




**వేములవాడ (గ్రామీణం,ఆగస్టు 22 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 1న పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్, అర్బన్ పాఠశాలలో శుక్రవారం సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహాధర్నా కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం రోజున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిప్ప యాదగిరి, చీట్నేని శ్రీకాంత్ రావు, సూర్యనారాయణ, మాన్వాడ శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, అర్బన్, రూరల్ శాఖ అధ్యక్షులు లావు కిరణ్ కుమార్, రమేష్, ప్రధాన కార్యదర్శిలు రాంబాబు, గడప మధుకర్, మండల శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం అలీ



**ఎడపల్లి, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** మేడిపల్లి మండలం ఎంఐఎం పార్టీ అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం అలీనీ పార్టీ అధిష్టానం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎడపల్లి మండల అధ్యక్షులుగా అబ్దుల్ రహీం అలీ, మిగతా సభ్యులుగా షేక్ ఆసిఫ్, అబ్దుల్ ఇమ్రాన్, షేక్ నజీర్, షేక్ ఇబ్రహీం లను నియమించడం జరిగింది. అలాగే మండలంలోని నెహ్రూనగర్ ప్రతినిధులుగా సయ్యద్ అన్వర్, షేక్ మెహారాజ్, జానకంపేట్ ప్రతినిధులుగా సయ్యద్ అల్తాఫ్, మిర్జా రహీం బేగ్, కుర్నాపల్లి ప్రతినిధులుగా షేక్ అహ్మద్, షేక్ అఫ్రోజ్, ఎంఎస్సి ఫారం నుండి షేక్ నయింలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఫయాజుద్దీన్, పట్టణ అధ్యక్షులు షకీల్ అహ్మద్ ఫాజిల్, జిల్లా జాయింట్ సెక్రటరీ మిర్జా ఇంతియాజ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల సమస్యలపై :బోధన్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ అధ్యక్షులు పసువులేటి గోపికిషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల దగ్గర సమస్యలను బోధన్ మున్సిపల్ కమిషనర్ కు వివరించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక మండపాల దగ్గర నాలాల శుభ్రత ఉండేట్టుగా చూడాలని, ఎలక్ట్రిసిటీ సరఫరాలో ఇబ్బంది రాకుండా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వాళ్ళతో మాట్లాడి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, అన్నదా నాలు జరిగే వినాయక మండపాల దగ్గర మంచినీటి సరఫరా, నీటి సమస్య రాకుండా చూడాలని అలాగే ఇస్తరాకులు ఎత్తివేయడానికి కార్మికులను, ట్రాక్టర్ నియమించాలన్నారు. ప్రతి వినాయక మండపం దగ్గర ప్రతిరోజు శుభ్రపరచి ముగ్గు వేయించాలని కోరారు. రోడ్లపై ఉన్న గణేష్ మండపాల వద్ద ఉన్న గుంతలను పూడ్చి మొరము వేసి పూడ్చాలని, వర్షపు నీరు గణేష్ మండపాల దగ్గరికి రాకుండా నాళాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాల న్నారు. ఈ కార్యక్రమంలో భాజపా బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతమ్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దేవకట్టే శివరాజ్, బిజెపి సీనియర్ నాయకులు గౌడ ంగు ధర్మపురి, ఏషాల సురేందర్, పెరిక వెంకటేష్, గుంతఅడ్లూరి ఫణి, కలికోట కృష్ణ, నిమ్మ శ్రీనివాస్, లోసురే అనిల్, బిల్లా విజయ్, ఏనుగంటి గంగా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ముట్టడికి తరలిన బిజెపి శ్రేణులు



**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సచివాలయం ముట్టడికి పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ తోపాటు మండలం లోని నాయకులు హైదరాబాద్ కు తరలిపోయారు. పార్టీ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్,ఎగోళం సాధయ్య గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, లంక. శంకర్ కామని రాజేంద్రప్రసాద్, చిట్టవేణి సాధయ్య, కొల్లూరి సంతోష్ , బుసరం సంపత్,తొర్రికొండ కళ్యాణ్ లతోపాటు పలువురు ఉన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలకు మద్దతు ప్రకటించినందుకు బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ బిజెపి ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమములో భాగంగా రేషన్ డీలర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం, కమిషన్ ను వెంటనే ప్రకటించాలని పంపిణీ చేసిన బియ్యం కమిషన్ ప్రతి నెల చెల్లించాలని డీలర్ల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం నెలకు 5000 రూపాయలు, కమిషన్ క్వింటాలుకు 300 రూపాయలు ఇప్పించాలని గత ఐదు నెలలుగా కమిషన్ డబ్బులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని,సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో సుల్తానాబాద్ బిజెపి ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, బీజేవైఎంజిల్లా నాయకులు శేఖర్ మాస్టర్ డీలర్లు మండల అధ్యక్షులు బొంగోని కొమురయ్య, డీలర్ల మండల కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేత



**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రముఖ వ్యాపారవేత్త బీపీ మిషిన్లు అందించారు. స్థానిక వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. అనంతరం స్థానిక మానసిక వికాలంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్,చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్,కార్తీక్,రౌతు విజయ్,అజయ్,సాయి.శివ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి మందిరంలో ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు



**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** ప్రతీ సంవత్సరం వలె శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రావణమాసం అమావాస్య రోజున బోధన్ పట్టణంలోని మారుతి మందిరంలో నందీశ్వర కళ్యాణం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజుచే కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ దేశాయి అజయ్ వడియార్ స్వగృహం నుండి ఈ నందీశ్వరులు రావడం ఆనవాయితీని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ విడిసి చైర్మన్ గంగాధర్ రావ్ పట్వారి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండెడి శంకర్, గుండేడి రాములు, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు, శివాలయం చైర్మన్ హరికాంత్ చారి, ఎలక్ట్రిసిటీ ఏఈ నాయిని కృష్ణ, అంకు సంతోష్ రెడ్డి, అంకు దాము, రాజేంద్రప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బోదు శేఖర్, సిబ్బంది సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం: రోడ్డును ఆక్రమించుకున్న వైనం



**సుల్తానాబాద్,ఆగస్టు 22(జనంసాక్షి) :** మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి రోడ్డును సైతం ఆక్రమించుకొని సుల్తానాబాద్ పట్టణంలో ఇంటి నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకునే వారే లేరని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక కేరళ మోడల్ కు వెళ్లే దారిలో నూతనంగా రెండు భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో కూడా ఓ వ్యాపారి పలు ఇండ్ల నిర్మాణాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ బాధితుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని ఇండ్లు విక్రయాలుచేస్తూ, లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పట్టణానికి చెందిన ఓ వ్యాపారి ఇండివిజల్ ఇండ్లు నిర్మాణాలు చేస్తూ మున్సిపల్ నిబంధనల ప్రకారం 30 ఫీట్ల రోడ్డు ఉండాలన్న నిబంధన ఉన్న అవేమి పట్టించుకోకుండా కేవలం 18, 20 ఫీట్ల రోడ్లు చూపెట్టి నిర్మాణాలు చేస్తున్నారని, స్వయంగా మున్సిపల్ కమిషనర్, తోపాటు టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశాలు జారీ చేసిన వ్యాపారి పట్టించుకోకుండా స్లాబ్ నిర్మాణాలు రోడ్డుపైకి వచ్చే విధంగా నిర్మాణం చేశాడని వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూర్ కుమార్, తోపాటు రాఘవులు సంతోష్ శ్రీనివాస్ తదితరులు కోరారు.

## గ్రామీణాభివృద్ధికి బాటలు వేసేందుకు గ్రామాల్లో ఉపాధి పనుల జాతర

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** గ్రామీణాభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ఉపాధి పనుల జాతర కార్యక్రమం నిర్వహిస్తు%శీ%దని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి, ఉపాది కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలోఉపాధి పనుల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పన, జలనిధి కింద నీటి సంరక్షణ పనులతో పాటు, వ్యవసాయ పోలాలకు బాటల నిర్మాణం, ఫల వనాల పెంపకం చేపడుతున్నామని అన్నారు. అంతేకాకు%శీ%డా అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు, కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను ఈ ఉపాధి పథకం ద్వారా చేపట్టవచ్చని తెలిపారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా ఈ ఉపాది పనుల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను మంజూరు చేస్తూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని నియోజకవర్గం రూపురేఖలు మారుతాయని అన్నారు. ఈ సందర్భంగా రేపాక ఓదెలు పశువుల గొట్టానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి, పుట్టపాక ప్రత్యేక అధికారి అనిల్ రెడ్డి, నాయకులు చాట్లపల్లి సంతోష్, హుస్సేన్ భీ, కన్నూరి రాజబాబు, తిరుపతి, సుదర్శన్, మిట్ట రాజు, పంచాయతి కార్యదర్శి దేగ సరిత, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త ప్రవీణ్, అంగన్ వాడి టీచర్లు కల్వల రాజేశ్వరి, కన్నూరి శ్రీలత, ఏఎన్‌ఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో పనుల జాతరలో భూమి పూజలు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 22 జనం సాక్షి.** ..మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో పనుల జాతరలో కార్యక్రమంలో భాగంగా మేకల షెడ్లు,గేదెల షెడ్లు,హార్టికల్చర్,పలు రకాల భూమి పూజలు నిర్వహించి ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది .ఎక్కు వగా పనిచేస్తున్న దివ్యాంగులను సన్మానం చేయడం జరిగింది.అలాగే గోపాల్పేట్ తెలంగాణ మోడల్ స్కూల్లో కిచెన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.మే 2025 డిఆర్డిఏ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. త్వరగా కిచెన్ సెట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఇంద్రసేన్,ఎంపీడీవో ప్రభా కర్ చారి,పంచాయతీ రాజ్ డిఈ గిరిధర్ ,ఏఈ పిచ్చయ్య, సాయిలు,పాఠశాల ప్రిన్సి పాల్ రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో అధికమైన కోతుల బెడద

### కోతుల వల్ల పలువురికి గాయాలు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 22 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు అధికమవుతుంది. శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్ పై కోతులు దాడి చేసి గాయపరిచాయి. వెంటనే కుటుంబ సభ్యులు పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి సిబ్బంది చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఏఎన్ఎం లక్ష్మి, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ తో పాటు పలువురు గంగాగౌడ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. తదనంతరం నాయకులు మల్లప్ప పటేల్ అటవీ శాఖ అధికారి రవి తో ఫోన్ లో మాట్లాడి కోతులు గ్రామంలోని వచ్చి పలువురిపై దాడులు చేయడం జరిగిందని, ఇండ్లపైన తిరుగుతూ కూన పెంకలను పగలగొట్టడం జరుగుతుందని, ఇండల్లోకి వస్తు గ్రామస్తులను చేస్తున్నాయని, కోతుల బెడదను నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాంద్ పాషా, శంకర్, రామప్ప, తదితరులు ఉన్నారు.

## ఇలియాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, చింతర్ల మోహన్ రెడ్డి, రంగు శ్రీనివాస్ లు కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికన్నా ఆపద వస్తే నేనున్నా అంటు భరోసా కల్పించే యువ నాయకులు ఇలియాస్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

# శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరగాలి

## డీజేలను సీజ్ చేస్తాం,పంచభూతాలతో ఆటలాడోద్దు

## సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా,ఏసీసి వెంకటేశ్వర్ రెడ్డి



**ఆర్మూర్,ఆగస్టు 22 (జనంసాక్షి):**ప్రతి సంవత్సరం లాగే వినాయక చవితి ఉత్సవాలను,నిమజ్జనాలను శాంతియుతంగా నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు భద్రత ఏర్పాట్లు చేయాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా,ఎసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ సమాజ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీజే లను పూర్తిగా నిషేధించామని ప్రతి ఒక్కరూ నిబంధన పాటించాలన్నారు.పక్క రాష్ట్రాల నుండి డిజేలు తెప్పిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చట్టాలకు లోబడి విధులు నిర్వర్తిస్తామని చెప్పారు. పెట్రోలింగ్,డ్రోన్స్ తో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు .వినాయక విగ్రహాల ఎత్తుకు ఎలాంటి నిబంధన లేదన్నారు.మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకొని వారి వివరాలు తెలియజేయాలన్నారు. ఏదో ప్రాంతంలో జరిగిన అవాస్తవాలను,సోషల్ మీడియాలో వచ్చే అపోహాలను నమ్మొద్దని చెప్పారు.యువత పంచభూతాలతో జాగ్రత్త వహించాలని ,తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా కనీస వసతులను ప్రజలకు ఏర్పాటు చేస్తామన్నారు.చిన్న పిల్లలను చెరువు ప్రాంతంలో వినాయక నిమజ్జనానికి దూరంగా ఉంచాలన్నారు. సర్వ సమాజ్ సభ్యులు డీజెలను స్వచ్ఛందంగా నిషేధించడం శుభ పరిణామం అని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజు,ఎమ్మార్వో సత్యనారాయణ,విద్యుత్ శాఖ ఏడి కృష్ణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ గౌడ్,హి ందు వాహిని మండల అధ్యక్షుడు మందుల బాలు,బిఆ ర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్,మర్కజ్ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి

## జయంతి వేడుకలు



**ఎడపల్లి, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి చిత్రపటానికి రెడ్డి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, ప్రతినిధులు పోల మల్లారెడ్డి, జనగం వెంకట్ రెడ్డి, జనగం మోహన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, జెసిబి ప్రతాప్ రెడ్డి, పోల లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, రాజిరెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మండలంలో పనుల జాతర



**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ మండలంలోని బండారుపల్లి, కల్దుర్కి గ్రామాలలో పనుల జాతరలో భాగంగా అభివృద్ధి పనులను నాయకులు ప్రారంభించారు. నూతన అంగన్వాడి భవన నిర్మాణ భూమి పూజ (మార్కౌట్), నూతన ఇందిరమ్మ ఇండ్ల వద్ద మేజిక్ సోక్ ఫిట్ (ఇంకుడు గుంత )లకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీడీవో మధుకర్, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, కాంగ్రెస్ నాయకులు గణపతి రెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ వత్సల, పంచాయతీ రాజ్ ఏఈ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన దేశాయిపేట యువకుడు

**మేడిపెల్లి,ఆగస్టు 22(జనంసాక్షి):**జగిత్యాల జిల్లా, భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన నాగుల నరేష్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంటల్ నందు ప్రొఫెసర్ మృ దుల లక్కరాజు ఆధ్వర్యం లో తాను చేసిన పరిశోధన "ఫిక్షన్ టు ఫిలిం" ఏ స్టడీ అఫ్ సెలెక్టెడ్ ఫిలిం ఆడపిటషన్స్ అఫ్ సి.యస్ లెవీస్, జె.ఆర్ఆ.ర్ టోల్కిన్ అండ్ జెకె రౌలింగ్"లిగాను డాక్టరేట్ పొందారు...చిన్న తనం నుండి గవర్నమెంట్ పాఠశాలలు కళాశాలల్లో చదువుకున్న నరేష్, పీజీ ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రథమ రాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీజీ అత్యధిక జీపీ తో ప్రథమ స్థానం లో నిలిచినతర్వాత జాతీయ స్థాయిలో నిర్వహించిన యూజీసీ నెట్ – జెఆర్ఎఫ్ ఎగ్జామ్స్ లో అల్ ఇండియా సెవెంత్ రాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డి ప్రవేశం పొందగలిగాడూ.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రిక్రూట్మెంట్ లో ఆరు ఉద్యాగాలు సాధించిన నరేష్, ప్రస్తుతం గవర్న మెంట్ జూనియర్ కాలేజీ – సైన్స్ వింగ్ లో లెక్చరర్ గ ఉద్యోగం చేస్తున్నారు .మారుమూల గ్రామం నుండి పిహెచ్డ్ వరకు ఎదిగిన నరేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం సాధించడం తన లక్ష్యంగ తెలియజేశాడు.ఈసందర్భం నరేష్ ను గ్రామస్థులు అభినందించారు.

## సాలూర మండలంలో పనుల జాతర

**బోధన్, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సాలూరు మండలంలోని సాలంపాడ్, మందర్న గ్రామాలలో పనుల జాతరలో భాగంగా అభివృద్ధి పనులను నాయకులు ప్రారంభించారు. మండలంలోని సాలంపాడ్, మందర్న గ్రామాల్లో నూతన అంగన్వాడి భవన నిర్మాణ భూమి పూజ (మార్కౌట్)కార్యక్రమంను ఏర్పాటు చేయగా, మందర్న, సాలంపాడ్ క్యాంపు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇండ్ల వద్ద మేజిక్ సోక్ ఫిట్ (ఇంకుడు గుంత )లకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీల శంకర్, సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందర్న రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈ శివ, స్పెషల్ ఆఫీసర్ రాథోడ్ రాధిక, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు అనిల్, సాలంపాడ్ సొసైటీ ఛైర్మన్ బ్రహ్మ రెడ్డి, మాజీ చైర్మన్లుకార్యదర్శులు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## నిత్యవసర సరుకులు పంపిణీ




**మంథని, (జనంసాక్షి) :** జానపద దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్, సింగిడి సిత్రాలు యూట్యూబ్ ఛానెల్ వ్యవస్థాపకులు డాక్టర్ శరణ్య యాదవ్ ఆద్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, ఆచారాలు, పాటలు, నృత్యాలు కలిసిన ఒక అద్భుతమైన సంపద జానపదం. ఇది గ్రామీణుల జీవన శైలిని ప్రతిబింబిస్తూ, తరతరాలకు అందిన ఒక వారసత్వం అలాగే జానపద గీతాలు, కథలు, వేషాలు, నృత్యాలు మనకు కేవలం వినోదం మాత్రమే కాకుండా, జీవన విలువలు, ఐకమత్యం, కష్టపడి పనిచేయడం, సహకారం వంటి మంచి గుణాలను నేర్పిస్తాయి. ఇలాంటి సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ, వాటిని మన తరువాతి తరాలకు అందించడం మన బాధ్యత. ఆధునిక యుగంలో కూడా మన మూలాలు మరువకుండా, జానపద కళలను యూట్యూబ్ ద్వారా తమలో ఉన్న ప్రతిభ ను ప్రపంచానికి పరిచయం చేస్తూ,జీవనోపాధి గా మార్చుకుంటూ జానపద కళలను కాపాడుకోవాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, కో ఆర్డినేటర్ మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్యం, సభ్యులు అసం తిరుపతి, శ్రీనివాస్ చారి,తీగల శ్రీధర్,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజబహధూర్ వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)** కామారెడ్డి ఆర్. బి.వి.ఆర్. ఆర్. విద్యాపరిషత్ ట్రస్ట్ ఆద్వ ర్యంలో కొత్వాల్ రాజాబ హాద్దూర్ వెంకట్రామారెడ్డి జన్మ దినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిం ది..ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ చైర్మన్ మరియు ట్రస్ట్ కార్యవర్గం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి ఐక్య వేధిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాజాబహాద్దూర్ వెంకట్రామారెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో ఉన్నా నిరుపేద బాల ,బాలికలకు విద్యను అందించేందుకు హైదరాబాద్ నగరంలో నైజాం కాలంలోనే హాస్టల్ మరియు పాఠశాలలు ,కళాశాలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని వారిని ఆదర్శంగా తీసుకొని వారి భాటలో మనం కూడా నడవాలని కోరడం జరిగింది.మన కామారెడ్డి ట్రస్ట్ ఆద్వర్యంలో కూడా త్వరలోనే హాస్టల్ ,పాఠశాల ,మరియు వృత్తి నైపుణ్య శిక్షణ కొరకు భవనాల నిర్మాణం ప్రారంభించడానికి సన్నాహం చేస్తున్నామని తెలిజేశారు.ట్రస్ట్ చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి ,ఉపాధ్యక్షులు కొప్పుల గంగారెడ్డి ,గడ్డం రమేష్ రెడ్డి ,మల్లారెడ్డి , నల్లవెల్లి కర్ణాకర్ రెడ్డి, బీంరెడ్డి,రాజిరెడ్డి, ప్రతాప్ రెడ్డి,బాపురెడ్డి ,సిద్దరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# "పనుల జాతర 2025" ప్రారంభం

## మొక్కలు నాటిన అధికారులు, నాయకులు




**పెద్ద కొడప్గల్ ఆగస్టు 22 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం "పనుల జాతర 2025" కార్యక్రమాన్ని స్థానిక అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది సాయిబాబా, నాయకులు రాంచందర్, రసూల్ పటేల్, తదితరులు ఉన్నారు.

## బ్యాంకు లింక్స్ టార్గెట్ సకాలంలో పూర్తి చేయాలి ఏపిడిఓ విజయలక్ష్మి



గాంధారి, ఆగస్టు 22 జనం సాక్షిగాంధారి మండలం స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న సకాలంలో చెల్లించాలని అన్నారు. శుక్రవారం గాంధారి మండల సమైక్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. గ్రామస్థాయిలో వృద్ధ సంఘాలు వికలాంగుల సంఘాలు కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సీసీలకు సూచించారు. ఈ సంవత్సరము 2025– 2026 ఆర్థిక సంవత్సరానికిఉన్న టార్గెట్ పూర్తిచేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు ప్రతి నెల సమావేశాలు నిర్వహించి ప్రగతి సాధించాలని అన్నారు. చిన్న తరహా వ్యాపారాలు చేస్తూ ఆదాయ అభివృద్ధి చెందాలని మహిళలను కోరారు. ఈ సమావేశంలో ఎస్ వి వి పి ఏపీఎం రాజేందర్, డిపిఎం సురేష్, ఏపీఎం ప్రసన్న కుమార్, సీసీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో పనుల జాతర2025



సదాశివ నగర్ ఆగస్టు 22 (జనం సాక్షి) కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా తిమ్మాజివాడి గ్రామంలో చాకలి ఎంకవ్వ గారి పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది. పశువుల షెడ్డు సంబంధించిన పేమెంట్ చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణానికి నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేయడం జరిగింది. ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని తెలపడం జరిగింది. తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది. ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్ , మండల ప్రత్యేక అధికారి శ్రీ సతీష్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ ,ఏపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.

## పెగ్గర్ల గ్రామంలో సానిటరీ కాంప్లెక్స్‌కి భూమిపూజ



కథలాపూర్, ఆగస్టు 22,(జనం సాక్షి) కథలాపూర్ మండలంలో పెగ్గర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద సానిటరీ కాంప్లెక్స్ భూమి పూజ చేయడం జరిగింది సాంక్షన్ చేసినటువంటి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ కార్యదర్శి రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గణేష్ బాలు గంగాధర్ మార్గం శ్రీనివాస్ అంజాగౌడ్ లవ కుమార్ వీడీసీ సభ్యులు మరియు అయ్యప్ప కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పనుల జాతర

గంభీరావుపేట ఆగస్టు 22 (జనం సాక్షి)గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. 25 లక్షల వ్యయంతోవాగు పరిసర ప్రాంతంలోని స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును ఎంపీడీవో రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిరెశెట్టి విజయ ప్రారంభోత్సవ చేశారు. అనంతరం నెవురి



విమల కు పశువుల పాక పూర్తవడంతో 91,000 వేల రూపాయల ప్రోసిడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఈ ఏపీఎం అరుణ, పిఆర్ ఏ ఈ వేణు ,చారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీ, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, కాంట్రాక్టర్ కొరుపెల్లి నారాయణరావు, నాంపల్లి, తో పాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలి

### కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి



కమ్మర్పల్లి22ఆగస్టు(జనంసాక్షి)భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండగను జరుపుకోవాలని కమ్మర్పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి సూచించారు. శుక్రవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులు గ్రామ పెద్దలతో శాంతి సమావేశాన్ని ఎస్సై జి.అనిల్ రెడ్డి,తాహసిల్దార్ జి.ప్రసాద్,ఎంపీడీవో చింత రాజాశ్రీనివాస్,ఎలక్ట్రిసిటీ ఏఈ అన్నయ్య,మెడికల్ ఆఫీసర్ నరసింహస్వామి నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.వినాయక చవితి ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అపశృతి జరగకుండా మండపనివాకులే తగు చర్యలు తీసుకోవాలని. మండ పాలు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యంగా విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండప నిర్వాహకులు వాలంటీర్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోరారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.వినాయక నిమజ్జనం రోజు ఎవరు మద్యం సేవించరాదని మరియు డిజె సౌండ్ సిస్టం ఎలాంటి శబ్ద కాలుష్య మైనటువంటి చర్యలు చేయరదు నిమజ్జనం రోజున చెరువు లోకి చిన్నపిల్లలు మద్యం తాగిన వారు వెళ్లకుండా నిర్వాహకులే చూసుకో వాలని అన్నారు. ఈతరాణి వారిని ఎట్టి పరిస్థితిలో చెరువు వద్దకు వెళ్లకుండా చూసుకోవాలి వినాయక మండపాల వద్ద సాంస్కృతి కార్యక్రమాలతో అందరూ భక్తి భావంతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వీడిసి సభ్యులు వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు



కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22 (జనంసాక్షి) :బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షోయబుల్లాఖాన్ భయటి ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని , ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని , తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన, రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ , ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని , హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లాఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారని, ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు, కృషి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. షోయబుల్లాఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపర్వేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, ఆఫ్ నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ తండాలో వాటర్ ట్యాంక్ మరమ్మత్తు పనులు ప్రారంభం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా భామ్లా నాయక్ తండా గ్రామ పంచాయతీ లోని రాజీవ్ తండాలో వాటర్ ట్యాంక్ మరమ్మతు పనులను శుక్రవారం మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్ ప్రారంభించారు. ఐటీ మినిస్టర్ దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆదేశానుసరం,డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆదేశానుసరం పనుల జాతర 2025 లో భాగంగా రాజీవ్ తండా లోని వాటర్ ట్యాంక్ రిపేర్ కోసం 50,000 రూపాయలు కేటాయించడం జరిగింది.అట్టి పనులను మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఈ అఖిల, కార్యదర్శి అనిల్,తండా పెద్దమనిషి ఫుల్చంద్ నాయక్,తిరుపతి,సాంలు,సారయ్య,చియా,రాజేష్,తండా నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం

మంథని, (జనంసాక్షి) : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల భాగంగా పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కమాన్పూర్ మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు వడ్లకొండ సంపత్ గౌడ్, వడ్లకొండ తిరుపతి గౌడ్ గోస్కుల కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి లడే రవి, ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ కుమార్, జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, కమాన్పూర్ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు కొండి కోశాధికారి జంగిలి పోచాలు, ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉండే వృద్ధురాలికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి బొడ్డు వినయ్ ఆధ్వర్యంలో తిరుపతి లో ఉండే మిత్రుడి వల్ల నాన్న బాకంపేట సుబ్రమణ్యం రెడ్డి ఇటీవల శివైక్యం అయినారు వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తేజరాం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బొడ్డు వినయ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కార్యక్రమాలు చూసి వాటిలో మేము కూడా భాగస్వామ్యం అవడం జరిగింది.సామాజిక మాధ్యమాల్లో మేము చేసే కార్యక్రమాలు చూసి ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లో ఉండే మా మిత్రుడు స్పందించడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఇట్టి విషయాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ దృష్టికి తీసుకురాగానే వీరి కుటుంబ పరిస్థితిని వివరించి సహాయం చేయవలసిందిగా కోరారు వెంటనే మేము ఒప్పుకోనీ ఈ కార్యక్రమం చేయడం జరిగింది. సమాజంలో మనం చేయగలిగిన సహాయం చేయాలని అలాంటప్పుడే మన జన్మకి అర్థం ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, గండి శ్రీనివాస్, దుద్దేడ చంద్రశేఖర్, కంది మహేష్,గొల్లపల్లి అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిది లోని మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన పర్ష వేణి లక్ష్మి కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. లక్ష్మి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు శుక్రవారం వారికి ఎల్ ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకుబాధితకుటుంబసభ్యులు ధన్యవా దాలు తెలియజేశారు.

## షాప్ యజమాన్యం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది



**కథలాపూర్, ఆగస్టు 22 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని మెయిన్ రోడ్డుకు గల ఉన్న షాపులు ఈరోజు ఒక నూతన సంఘం ఏర్పాటు చేసుకొని సంఘంలో 60 మంది సభ్యులు నమోదు కాగా ఈరోజు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి .షాదుల్లా ఉపాధ్యక్షుడు చెక్కపల్లి. రాజకుమార్,ప్రధాన కార్యదర్శి ఎల్.నరేష్, కోశాధికారి తారక్, మరియు కార్యవర్గంలోని సభ్యులుగా సిరుపురం ఆనంద్, ఎలిగేటి విద్యాసాగర్, వేముల శ్రీధర్ చిలుక సురేందర్. మరి సభ్యులు పాల్గొనడం జరిగింది

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**ఎడపల్లి, ఆగస్టు 22 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం అంబం గ్రామంలో శుక్రవారం పనుల జాతరను పురస్కరించుకొని నూతన అంగన్వాడి భవన నిర్మాణంకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఇన్చార్జి సూపర్వైజర్ పద్మ, పంచాయ తీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జాబెర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ సున్నపు ఒడ్డెన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**శాఖ పిలుపు మేరకు మన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాను సారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇచ్చిన హామీలు నిలబట్టుకోక పోవడం వలన ప్రజలకు మోసం చేస్తున్నందున కామారెడ్డి బిజెపి శాఖ తరపున వెంటనే ఆరు గ్యారంటీలు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది అధ్యక్షులు మోటార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్తారని తెలియజేయడం జరిగింది ముఖ్య అతిధి గా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ పాల్గొన్నారు. కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు పట్టణ ప్రధాన కార్యదర్శి రాజగోపాల్,రఘు పట్టణ కార్యవర్గ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కేసులతో బుక్కైన మన ఫంకీ బాయ్స్




**ఆర్మూర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** ఇంస్టాగ్రామ్ ప్రచారం కాస్త మన ఫంకీ బాయ్స్ కేసులతో బుక్ అయ్యేదాకా చేరింది.మన ఫంకి బాయ్స్ దుకాణం యజమానులు ప్రశాంత్, పవన్, సాయి తేజలపై కేసు నమోదు చేసినట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ శుక్రవారం తెలిపారు.గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గంట వ్యవధిలో రూ. 10 కే షర్టు,ప్యాంటు, షూ లలో ఏదో ఒకటి కొనుగోలు చేయవచ్చని ఇంస్టాగ్రామ్ లో విస్తృతంగా ప్రచారం చేశారు.రూ. 10 కే షర్టు వస్తుందనే ఉద్దేశంతో వేలాదిమంది యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పట్టణంలో న్యూ సైన్స్ చేయడం,ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం,ప్రాపర్టీ డామేజ్ జరిగినందున మూడు సెక్షన్ల కింద ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన బోయిని మల్లేశం కడుపు నొప్పి సమస్యతో బాధపడుతున్నాడు. ఎన్ని చికిత్సలు చేయించినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం నిమ్మపల్లి సబ్ స్టేషన్ దగ్గర చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## కోతుల దాడిలో బాలికకు గాయాలు



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలం బావుసాంుపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులపై మూకుమ్మడిగా కోతులు దాడి చేయడంతో ఐదో తరగతి చదువుతున్న షేక్ రేష్మ అనే విద్యార్థినికి గాయాలుకాగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయిం చారు. కాగా గత కొద్ది నెలలుగా ప్రాథమిక పాఠశాల ఆవరణలో కోతులు స్వైర విహారం చేయడంతో అటు విద్యార్థులతో పాటు ఇటు ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. తరగతుల నిర్వహణ కూడా ఇబ్బందికరంగా మారిందని మధ్యాహ్న భోజన సమయంలో సమస్య మరింత పెరుగుతోందని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కోతుల దాడి భయంతో పాఠశాలకు పంపడానికి జంకుతున్నారు. పాఠశాల ఆవరణలో అంగన్వాడీ కేంద్రం ఉండడంతో ప్రతినిత్యం గర్భిణీ మహిళలు, చిన్నారులు కేంద్రానికి వస్తుంటారు. వారికి కూడా కేంద్రం నిర్వహణ ఇబ్బందికరంగా మారిపోయింది. ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోవాలని బాబు సాయి పేట గ్రామస్తులు కోరుతున్నారు.

## పనుల జాతర కార్యక్రమం



**శంకరపట్నం ఆగస్టు 22 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఆయాగ్రామాల ఆదికారులు శుక్రవారం నిర్వహిం చారు. ఇందులో భాగంగా లింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో పాడి రైతు నిర్మించుకున్న పశువుల పాక షెడ్డును ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన గూడటిపల్లి గ్రామంలో సెగ్రిగెషన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. రాజాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. తాడికల్ గ్రామంలో నిర్మించిన కోళ్ల ఫారం షెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి హుఖ్య నాయక్ హాజరై ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీర్కూర్‌కు మంద కృష్ణ మాదిగ రాక

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ లోని బీర్కూర్ మండల కేంద్రానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని దత్తు పటేల్ ఫంక్షన్ హాల్ లో దివ్యాంగులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మిగిలిన ఆసరా పెన్షన్ దారుల పెన్షన్ పెంపు కొరకై సామజిక ఉద్యమ నాయకుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని, ఈ సభకు బాన్సువాడ డివిజన్ లోని బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూర్, బాన్సువాడ, నసుర్లాబాద్ మండలాలు, అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, పెద్ద కొడప్ గల్, జుక్కల్, మద్నూర్, డోంగ్లి, బిచ్కుంద మండలాలలోని అన్ని గ్రామాల నుండి ఆసరా పింఛన్ దారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మంద కృష్ణ మాదిగ అభిమానులందరూ పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సాయిలు, అహ్మద్ హుస్సేన్, గాంధారి గంగారాం, అలీం, ఎగ్గిడి గంగారాం, అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.



# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై “గ్యాంగ్ ఫైల్స్” ఓపెన్ చేయాలి

- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,



**గోదావరిఖని, ఆగస్టు 22 (జనంసాక్షి) :** జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ .... కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలో సంతోష్ నగర్ లోని సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు మాట్లాడుతూ... శ్రావణ శుక్రవారం రోజు తెల్లవారుజామున ఉ.6.00 గంటలకు అభిషేకాలు, ఉ.9.00 గంటలకు హెూమం, ఉ.11గంటలకు కుంకుమ పూజ, అర్చనలు నిర్వహించామని, అమ్మ వారికి ఒడిబియ్యంతో పెట్టిన చీరలు వేలం వేశామని తెలిపారు. మ.1.00 గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అమ్మ వారికి గత 35 సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ లోకంలో సుధీర్ బాబు ఓ విశేషం”

## ఫోటోగ్రాఫర్ ప్రతిభకు ఘన సన్మానం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 22 (జనంసాక్షి) :** ఫోటోగ్రఫీ అనేది కేవలం కెమెరా క్లిక్ కాదు, క్షణాన్ని శాశ్వతం చేసే కళ. అలాంటి అద్భుత ప్రతిభావంతుడైన ఎదులాపురం సుధీర్ బాబును ఇటీవల ఘనంగా సన్మానించారు. పలు రంగాల్లో తన కెమెరా దృష్టితో మంత్రముగ్ధలను చేస్తున్న ఆయనకు పెద్దపల్లి జిల్లా స్థాయి ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానం జరిగింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫోటో అండ్ వీడియో ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు, జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరై సుధీర్ బాబు ప్రతిభను కొనియాడారు. “ప్రతి ఫోటో వెనుక ఒక కథ ఉంటుంది. ఆ కథను అందంగా చెప్పే విధానం సుధీర్ బాబుదే” అని పలువురు అతిథులు అభినందించారు. కళా వైభవం, సాంస్కృతికోత్సవాలు, సామాజిక కార్యక్రమాలు, వ్యక్తిగత వేడుకలు, ఎక్కడైనా సుధీర్ బాబు లెన్స్ మాయ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని వారు ప్రశంసించారు. ఆయన కేవలం ఒక ఫోటోగ్రాఫర్ మాత్రమే కాదు, కళాకారుడని, ప్రతీ చిత్రంలో జీవం నింపగల సామర్థ్యం కలిగిన వాడని సన్మానకులు విశేషంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ.. “ఫోటోగ్రఫీ నా జీవితం. నా కళ్ళతో చూసిన అందాన్ని సమాజానికి అందంగా చూపించాలన్నదే నా ఆశయం. ఈ గుర్తింపు నాకు మరింత ప్రేరణనిస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంఘ ప్రతినిధులు, మిత్రులు, అభిమానులు అందరూ కలిసి ఆయనకు కీర్తి పతకాన్ని అందజేశారు.

# బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్టు




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోనీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ, మురుకు నీటి సమస్య, చెత్త చెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు తెలంగాణ సెక్రటరేట్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా రామగుండం నియోజకవర్గం జనగామ మండలంలోని బిజెపి నాయకులను గోదావరిఖని 1టౌన్ పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేందని ఆయన ప్రశ్నించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరియు మంత్రులు ఏ ఊరికి వెళ్ళినా జనం తిరగబడుతున్నారని 6 గ్యారంటీలు ఏమయ్యాయి అని నిడదీస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించలేదంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. అరెస్టు చేయబడిన వారిలో జనగామ మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య మరియు మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాసు బూడిద హర్ష ఉన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**చొప్పదండి, ఆగస్టు 22 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో వేణుగోపాల్ రావు, ఎంపివో రాజగోపాల్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సతీష్, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, పలు కులసంఘాల పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళల దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని ఆగస్టు 22 (జనం సాక్షి) :** ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్లో జానపద కలల దినోత్సవంను కళాకారులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలాటం డప్పు లంబాడి కళారూపాలకు చెందిన అల్లాడి లలిత గోశిక పద్మ లలితా నాయక్ బడికెల సుమలత ఆసాల కొమురయ్య, చిలుముల వెంకట స్వామి, దూడపాక సతీష్, మాతంగి సదానందం, 8 మంది కళాకారులను శాలుఆత్మీయంగా సన్మానించినారు. అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ 1926వ సంవత్సరంలో ఆగస్టు 22 వ తారీఖును అమెరికాలో హెరాల్డ్ లూయిస్ ప్రపంచ జానపద కలల దినోత్సవంగా ప్రకటించినాడని ప్రపంచ జానపద కళల ప్రాముఖ్యతను వివరించారు. పలువురు కళాకారులు జానపద గేయాలను ఆలపించినారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల రాజమౌళి, పానుగంటి అంజలి, నాగుల శ్రీనివాస్, కారుపాకల మాధవి, అట్ల జగ్గయ్య, ఎల్ వెంకటేశ్వరరావు, డి. రాజేశ్వరరావు బీరుక సుజాత, కుమ్మరి లక్ష్మి దేవి, రాజేశ్వరి, సంపత్ పాల్గొన్నారు.

# మండల పంచాయతి అధికారి అనిల్ రెడ్డిని సన్మానించిన సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లామంథని మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన మండల పంచాయతి అధికారి అనిల్ రెడ్డిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మండలం లోని పుట్టపాకలో ఉపాధి పనుల జాతర కార్యక్రమానికి హాజరైన అనిల్ రెడ్డి ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుభాకా%శీ%క్షలు తెలిపి సత్కరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చోరువ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాట్లపల్లి సంతోష్, హుస్సేన్ భీ, కన్నూరి రాజబాబు, తిరుపతి, సుదర్శన్, మిట్ట రాజు, పంచాయతి కార్యదర్శి డేగ సరిత, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త ప్రవీణ్, అంగన్ వాడి టీచర్లు కన్నూరి శ్రీలత, ఏఎన్ఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్నిపెంపొందించుకోవాలి

కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత,రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానిం చారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసా లో ఉండి మరణించిన రామగుండం అసోసియేషన్ సభ్యులు కడమంచి దినేష్ కు చెందిన 4,20,000/- రూ.ల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు. ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,సౌత్ ఇండియా ప్రతినిధి,పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు తుమ్మ చందు, మధు ,మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు అప్పాసు రామన్న,శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారి యం.డి ఇర్ఫాన్, అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ,మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు,జిల్లా సలహాదారులు,జిల్లా కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం సత్యాగ్రహ దీక్ష

### - ఈనెల 25న హైదరాబాద్‌లో దీక్షలో ఆర్.కృష్ణయ్య

పెద్దపల్లి,ఆగస్టు 22(జనంసాక్షి) :
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నా రాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని



డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, బింగి రాజు, మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పనుగట్ల శేఖర్ గౌడ్, బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కి ఎస్సీ కమీషన్ నోటీసు జారీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)
పల్వంచ గ్రామం, కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా భూములుగా మార్చిన అంశంపై మధుసుధాన్ అనే సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదును గమనించి, జాతీయ ఎస్సీ కమీషన్ కలెక్టర్‌కి నోటీసు జారీ చేసింది..పాల్వంచ గ్రామంలో పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ప్రభుత్వ భూములు స్థానిక అధికారుల ప్రభావం వల్ల మాయచేసి పట్టా భూములుగా రిజిస్టర్ చేయబడ్డాయి. ఈ అక్రమ చర్యల వలన నిజమైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు తమ హక్కులను కోల్పోయారు.ఈ నేపథ్యంలో ఎస్సీ కమీషన్ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం నోటీసు పంపి, 30 రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. నివేదికలో కేసు వివరాలు, ఎఫ్ఐఆర్ లు, నిందితుల వివరాలు, తీసుకున్న చర్యలు, లబ్ధిదారులకు నష్టపరిహారం వంటి అంశాలు తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది.ఈ నోటీసు ద్వారా ప్రజల హక్కులు కాపాడబడతాయని. అలాగే అక్రమ పట్టా రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, మళ్ళీ అసలు లబ్ధిదారులకే భూములు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎవరు అభివృద్ధి చేశారో గ్రామాల్లో చర్చ నడుస్తుంది

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 22 జనంసాక్షి:**
అకాల వర్షం కారణంతో నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల నీట మునిగిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పరిశీలిస్తాడని తెలుసుకొని మొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆగమేఘాలతో నిజంసాగర్ గేట్లను ఎత్తి నీటిని వదిలారని మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.శుక్రవారం మండల టిఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను మల్లొకసారి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,కాంగ్రెస్ నాయకులు నిజంసాగర్ నీటిని వదిలి నాలుగు రోజులు కావస్తున్న ఇంకా మంజీరా ముంపు ప్రాంతాల్లో గల పంట పొలాల్లో నీళు నిలువ ఉన్నాయని మండల టిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద మండిపడడం కాదని నిజం సార్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలి మీసత్తా చాటాలని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్తో పంట పొలాలు పరిశీలించినప్పుడు విమర్శలు చేయలేదనన్నారు.గతంలో వర్షాలు పడ్డప్పుడు రైతుల మేలుకొరకు సంబంధించిన అధికారులతో రిక్వెస్ట్ చేసి మాట్లాడి నీటిని దిగువకు పంపామని తెలిపారు.ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి చేస్తాం కాంగ్రెస్ పార్టీ పరంగా కట్టుబడి ఉండాలని డిమాండ్ చేయడం కరెక్ట్ కాదని అన్నారు.ఆరు ఏడు గ్రామాలలో కలిపి 1000 ఎకరాలలో పంట పొలాలు నీటిలో ఉన్నాయన్నారు. అభివృద్ధి అంటే ఎవరు చేశారో గ్రామాలలో చర్చించుకుంటున్నారని రేపు ఏఎలక్షన్ వచ్చిన మీకు కనిపిస్తుందన్నారు .మేము ఏమి అభివృద్ధి చేసామో చర్చకు సిద్ధమని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. రెండు నెలలు అయితే వానాకాలం పంటలు వస్తాయని ఇచ్చిన ధాన్యానికి డబ్బులు దిక్కులేవు కానీ ఇంకా సవాలు విసురుతున్నారని ఏచర్చకైనా సిద్ధమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, హనుమంత్ రెడ్డి,లక్ష్మీకాంతం, వంశీకృష్ణ గౌడ్,ఫరీద్ తదితరులు ఉన్నారు.

## ఉచిత ధ్యాన ఆత్మ జ్ఞాన శిక్షణ శిబిరం అందరూ ఆత్మీయ ఆహ్వానం

**గాంధారి, ఆగస్టు 22 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోతంగల్ వారి ఆలోచనలతో కంగారు మండలం ధ్యానం చేయాలి ధ్యానులు కాసెట్టి కిషన్, గుప్తా గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. శ్రీ కటవర్తి రాజ్యలక్ష్మి మేడం, ఆత్మ జ్ఞానాన్ని ఇక్కడ అందించడానికి 24 తేదీన ఆదివారం ఉదయం10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం వివరాల కొరకు కాశెట్టి కిషన్ గుప్తా, కు సంప్రదించగలరు. పిరమిడ్ సొసైటీ మెమొంటోస్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ధ్యానం అంటే శ్వాస మీది ధ్యాస బ్రహ్మర్షి ప్రీతమః పత్రీజీ దివ్య ఆశీస్సులతో ధ్యాన కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, బోధన్, ఆత్మజ్ఞానులు వస్తున్నారు. అందరికీ ధ్యాన మిత్రులకు ఆత్మజ్ఞానులకు ధ్యాన బంధువులకు గ్రామస్తులకు ప్రత్యేక ఆత్మీయ ఆహ్వానం.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (జనం సాక్షి)**
శాఖ పిలుపుమేరకు మన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇచ్చిన హామీలు నిలబట్టుకోక పోవడం వలన ప్రజలకు మోసం చేస్తున్నందున కామారెడ్డి బిజెపి శాఖ తరపున వెంటనే ఆరు గ్యారంటీలు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది అధ్యక్షులు మోటార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్తారని తెలియజేయడం జరిగింది ముఖ్య అతిథి గా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ పాల్గొన్నారు. కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు పట్టణ ప్రధాన కార్యదర్శి రాజగోపాల్,రఘు పట్టణ కార్యవర్గ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కేసులతో బుక్కైన మన ఫంకీ బాయ్స్

**ఆర్మూర్, ఆగస్టు 22 (జనంసాక్షి):**
ఇన్స్టాగ్రామ్ ప్రచారం కాస్త మన ఫంకీ బాయ్స్ కేసులతో బుక్ అయ్యేదాకా చేరింది.మన ఫంకి బాయ్స్ దుకాణం యజమానులు ప్రశాంత్, పవన్, సాయి తేజలపై కేసు నమోదు చేసినట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ శుక్రవారం తెలిపారు.గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గంట వ్యవధిలో రూ. 10 కే షర్టు,ప్యాంటు, షూ లలో ఏదో ఒకటి కొనుగోలు చేయవచ్చని ఇన్స్టాగ్రామ్ లో విస్తృతంగా ప్రచారం చేశారు.రూ. 10 కే షర్టు వస్తుందనే ఉద్దేశంతో వేలాదిమంది యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పట్టణంలో న్యూ సైన్స్ చేయడం,ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం,ప్రాపర్టీ డామేజ్ జరిగినందున మూడు సెక్షన్ల కింద ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

